

వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడు

- గిడుగు వెంకట రామమూర్తి

# జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com


**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 | సంచిక : 57 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (29-8-2021) | పేజీలు : 6

/ janaswaramNEWS / 9642067900


## గెలుపే లక్ష్యంగా పని చేస్తా

**- విజయవాడ నగర అధ్యక్షుడిగా పోతిన మహేష్ ప్రమాణ స్వీకారం**



**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడిగా పోతిన మహేష్ నియమింపబడిన సంగతి అందరికీ విధితమే. ఈ సందర్భంగా ఆయన ఆ పదవీని చేపడుతూ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. తనకు రాజకీయంగా సహాయసహకారాలు అందిస్తున్న జనసైనికులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మిగతా 2లో...

# రోడ్ల దుస్థితిపై జనసేన పార్టీ పోరాడాలి

### పిలుపునిచ్చిన నాదెండ్ల మనోహర్

**అమరావతి, (జనస్వరం) :** "రోడ్ల మధ్య గుంతలు ఉన్నాయా? గుంతల మధ్య రోడ్లు ఉన్నాయా? అన్న అధ్వాన స్థితిలో రహదారులు ఉన్నాయి. కేవలం సంక్షేమం నినాదంతో ప్రజలను ఈ ప్రభుత్వం మోసగిస్తోంది. మౌలిక సౌకర్యాల కల్పనను పూర్తిగా విస్మరించింది. అందుకే జనసేన ప్రజల పక్షం వహిస్తూ సెప్టెంబరు 2, 3, 4 తేదీల్లో రాష్ట్రంలోని రోడ్ల దుస్థితిపై డిజిటల్ ఉద్యమం నిర్వహించనుంది. పార్టీ క్రియాశీల కార్యకర్తలు, వీర మహిళలు ఆ మూడు రోజుల్లో రాష్ట్రంలోని రోడ్ల దుస్థితిని 'జేఎస్పీ ఫర్ ఏపీ రోడ్స్ అనే హ్యాష్ ట్యాగ్‌తో ఫోటోలు, వీడియోల రూపంలో డిజిటల్ వేదికలపై పోస్టులు చేస్తారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే అక్టోబరు 2న రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒక రోడ్డును ఎంచకుని మా కార్యకర్తలు శ్రమదానంతో బాగు చేస్తారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రెండు చోట్ల పాల్గొంటారు" అని జనసేన పార్టీ (జేఎస్పీ) రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. విజయవాడలో ఆయన మాట్లాడుతూ "రోడ్ల మరమ్మతులను రెండేళ్లుగా వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసింది. బడ్జెట్‌లో రూ.12,450 కోట్లు కేటాయించినట్లు చూపుతోంది. ఎక్కడా తట్టెడు మట్టి వేసిన దాఖలాలులేవు" అని మనోహర్ విమర్శించారు. ప్రకాశంజిల్లా, గిద్దలూరు నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితిపై ఎమ్మెల్యేను ప్రశ్నించినందుకు జనసైనికుడు వెంగయ్య నాయుడును మానసికంగా వేధించి అతను ఆత్మహత్య చేసుకునే పరిస్థితి తీసుకువచ్చారని ఆరోపించారు. తాము భాజపాతో కలిసే సాగుతున్నామని, పలు కార్యక్రమాలపై సమన్వయ కమిటీ సమావేశం జరిగిందన్నారు.





రోడ్డు బాగు చేయించండి 2లో

లేటరైట్ తవ్వకాలు వద్దే వద్దు 3లో

జీవో నంబర్ 216 ని వెంటనే రద్దు చేయాలి 4లో

పాఠశాలలో కోవిడ్ నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి 6లో


## దెబ్బతిన్న సోమశిల ప్రాజెక్టుకి మరమ్మతులు చేయాలి



**ఆత్మకూరు, (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా రోజుకొక ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఆత్మకూరు జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా, రెండవ రోజు ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ స్థానిక జనసైనికులుతో కలిసి గత సంవత్సరం వరదల కారణంగా దెబ్బతిన్న, సోమశిల జలాశయానికి చెందిన ప్రాంతాన్ని వెంటనే మరమ్మతులు చేసి సోమశిల జలాశయం కాపాడవలసిందిగా సోమశిల ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ, నెల్లూరు జిల్లా ప్రజల పాలిట ఆధునిక దేవాలయం మన సోమశిల జలాశయం. నెల్లూరు జిల్లాలోని అన్ని జలాశయాలతో కలిపి సుమారు180 టీఎంసీల నీటి నిల్వకు కారణమైన జలాశయం ఇది. నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాల రైతాంగం యొక్క సాగు, తాగునీటి

మిగతా 2లో...

## సముద్ర కరకట్టకు ఉన్న రక్షణ గేట్లు వెంటనే బాగుచేయించాలి

### జనసేన పార్టీ డిమాండ్

**అవనిగడ్డ, (జనస్వరం) :** కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం. ప్రస్తుతం అవనిగడ్డ నియోజకవర్గముకు సముద్ర కరకట్టకు రక్షణ గేట్లు పూర్తిగా పాడు అయిపోయి రైతులు, ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ సముద్ర కరకట్టకు బ్రిటిష్ కాలంలోనే రక్షణ గేట్లు ఏర్పాటు చేసినారు. అయితే 1977లో ఆ గేట్లు దెబ్బ తిన్నపుడు, 1979లో నీటిపారుదల శాఖ పర్యవేక్షణలో నూతనంగా ఆటోమేటిక్ లాక్ సిస్టం ఏర్పాటు చేసి, అధిక వర్షాలు వచ్చినప్పుడు గ్రామాలలోని వర్షపు నీరు, మురుగునీరు, పంటపోలలోని నీరు కోడూరు మండలం లోని లింగన్న కొడు, రత్నా కొడు ద్వారా పాలకాయతిప్పా, సంగమేశ్వరం వద్ద ఉన్న లాక్ సిస్టం ద్వారా సముద్రంలో కలిసే విధంగా ఈ గేట్లు ఏర్పాటు చేసినారు. వర్షపు నీరు, మురుగు నీరు సముద్రం లో కలవడానికి, సముద్రం నీరు ఈ రెండు కొడులో కలవకుండా ఉండటం కోసం ఈ ఆటోమేటిక్ సిస్టం లాక్ సిస్టం ఏర్పాటు చేసినారు. గత కొన్ని ఏళ్ళ నుండి ఈ ఆటోమేటిక్ సిస్టమ్ చెడిపోవటం జరిగింది. మా జనసేన పార్టీ అనేక సార్లు అధికారులుకు, పాలకులకు చెప్పినా ఫలితం శూన్యం. ఈ ఆటోమేటిక్ సిస్టమ్ చెడిపోవుట వలన, అధిక వర్షాలు, వరదలు వచ్చినప్పుడు రైతులు, ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. న వు ు ద్ర ం నీరు



మిగతా 2లో...

(మొదటి పేజీ తరువాయి)

## గెలుపే లక్ష్యంగా పని చేస్తా

**రోడ్లు ఎందుకు మరమత్తులు చేయరు..?**

రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి మరి దయానీయ పరిస్థితిలో ఉన్నాయని, మరమత్తులు ఎందుకు చేయాట్లేదని జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన మహేష్ అధికారులను ప్రశ్నించారు. విజయవాడ లోని చిట్టినగర్ పరిసర ప్రాంతాల్లో రోడ్లులన్ని గుంత మయంగా మారి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అవేదన వ్యక్తం చేశారు. ఇదే దారిలో మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ప్రతినిత్యం ప్రయాణిస్తున్న ఎందుకు పట్టించుకోవాట్లేదని అయన ప్రశ్నించారు. మీకు నచ్చిన కాంట్రాక్టర్లు దోరికి, కమిషన్లు చేతికి అందకే పనులు ప్రారంభిస్తారా..? అని సూటిగా ప్రశ్నించారు. ఈ సమస్యపై మంత్రి, కమిషనర్ వెంటనే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించి తానే స్వయంగా గోతులను పూడ్చేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన వారికి జనసేన పార్టీ తరపున తమ అండదండలు ఉంటాయని ఆయన హామి ఇచ్చారు.

### దెబ్బతిన్న సోమశిల ప్రాజెక్టుకి
## మరమ్మతులు చేయాలి

అవసరాలు మాత్రమే కాకుండా తమిళనాడు ప్రజానీకం యొక్క తాగు నీటి అవసరాలు కూడా తీరుస్తున్న, వరప్రదాయిని ఈ జలాశయం. ఇంతటి ప్రాముఖ్యత గల, ఈ అంతర్రాష్ట్ర జలాశయం ముందు భాగం గత సంవత్సరము వచ్చిన వరదల కారణంగా పూర్తిగా దెబ్బ తినడం జరిగింది. జనవరిలో సోమశిల జలాశయానికి సాంకేతిక కమిటీ పరిశీలించి, ఆగష్టు లోపల పనులు పూర్తి చేయాలని ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరిగింది, కానీ పాలకుల అసమర్థత, అలసత్వం కారణంగా జలాశయం యొక్క మనుగడ ప్రశ్నా ర్థకంగా మారింది. పాలకుల నిర్లక్ష్యానికి ఈ మధ్యనే పులిచింతల గేట్లు తెగి జీవ జలములు వృథాగా సము ద్రం పాలుకావడం మాత్రమే కాకుండా, తీవ్రమైన నష్టం జరిగిన విషయం తెలిసినదే. గత వరదల కారణంగా సోమశిల ముందుభాగంలో ఏర్పడిన షుమారు 30 అడుగుల లోతు గుంటలు ఏర్పడ్డాయి. వీటి కారణంగా సోమశిల ప్రధాన కట్టడానికి పెను ప్రమాదం పొంచి ఉంది. వెంటనే పాలకులు తమ అలసత్వాన్ని వీడి మరమ్మతులను చేయని పక్షంలో, సోమశిల జలాశయం దిగువున అన్ని గ్రామాల ప్రజలకు పెను ముప్పు పొంచి ఉంది. ఆత్మకూరు జనసేన పార్టీ ఆధ్వర్యంలో రెండు నెలల క్రితమే ప్రభుత్వాన్ని ఈ విషయమై హెచ్చరించడం జరిగింది. ఈ రోజు సోమశిల జలాశయం 85% నీటితో నిండినది. మరి కొద్ది రోజుల్లోనే జలాశయం నిండే అవకాశాలు మెండుగా ఉన్నాయి. జలాశయానికి రాబోయే పెను ముప్పు నుండి కాపాడాలని, జనసేన పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో స్థానిక జనసైనికులతో పాటు జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి పూసల మల్లేశ్వర రావు పాల్గొన్నారు.

### సముద్ర కరకట్టకు ఉన్న
## రక్షణ గేట్లు బాగుచేయించాలి

కూడ ఈ లాక్ లు ద్వారా కొడులు లోకి వచ్చి పంటపొలాలు మునిగిపోయి, వరి పొలాలు సైతం సౌడు పొలాలుగా మారి పోతున్నాయి. ఈ పరిస్థితి వలన సముద్ర తీరప్రాంత ప్రజలు, రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. రాజకీయ నాయకులు ఈ సమస్యను కేవలం ఎన్నికలు అప్పుడు కేవలం ఓటు బ్యాంక్ రాజకీయం కోసం వాడుకుంటున్నారు తప్పా, అధికారంలోకి వచ్చిన తరువాత ఈ సమస్యను గాలికి వదిలి వేస్తున్నారు. ఈ సముద్ర రక్షణ గేట్లు పర్యవేక్షణ 2020 వరకు నీటి పారుదల శాఖ వారు తీసుకోని, ఇప్పుడు ఈ సమస్య మాదికాదు, డ్రైనేజీ శాఖది అనీ పూర్తిగా నిర్లక్ష్యం చెయ్యటం చాలా బాధాకరం. ఈ లాక్ సిస్టం బాగుచేయించాలని మా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, నివార్ తుపాన్ పర్యటనకు వచ్చినప్పుడు ప్రభుత్వంను డిమాండ్ చెయ్యడం కూడా జరిగింది. అధికారులు గానీ, పాలకులు గానీ ఈ సమస్య గాలికి వదిలి వెయ్యడం భావ్యం కాదు. కావున అధికారులు, పాలకులు వెంటనే స్పందించి ఈ ఆటోమేటిక్ లాక్ సిస్టం బాగుచేయించాలని జనసేన పార్టీ తరుపున పులిగడ్డ లో నీటిపారుదల శాఖ డీఈ ఆఫీస్ నందు సీనియర్ అసిస్టెంట్ ఉదయభాస్కర్ గారిని కలిసి పరిస్థితి వివరించి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. సమస్య పరిస్కారం కాకపోతే మరల పరిస్థితి పవన్ కళ్యాణ్ గారికి వివరించి ఆయన అనుమతితో ప్రజా ఉద్యమం చెయ్యటం జరుగుతుంది అనీ ప్రభుత్వంకు హెచ్చిరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు బాగు చేయించండి

**అవనిగడ్డ, (జనస్వరం) :** కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం, అవనిగడ్డ మండలంలో, మరియు మిగిలిన 5 మండలాల్లో ఆర్ అండ్ బీ ప్రధాన రోడ్డులు పరిస్థితి చాలా దారుణంగా ఉన్నాయని, పెద్ద పెద్ద గుంటలు పడి నరకాన్ని తలపిస్తున్నాయి అని జనసేన నాయకులు అన్నారు. ప్రస్తుతం అవనిగడ్డ నియోజకవర్గం పరిస్థితి ఎలా ఉంది అంటే “రోమ్ నగరం తగలబడుతుంటే రాజు అంతపురంలో పిడేలు వాయిస్తున్నట్టు ఉంది. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో గత తెలుగుదేశం ప్రభుత్వం కోలాటలు, భజనలుతో వాళ్ళ పాలన ముగించి కున్నారు. ప్రస్తుత ప్రభుత్వం పాలభిషేకాలుతో అభివృద్ధి ప్రక్కన పెట్టి 26 నెలలు నుండి పాలన చేస్తుంది. గత తెలుగుదేశం ప్రభుత్వం లో మంచిగా రోడ్డులు వెయ్యండి అనీ కోట్లు కోట్లు నిధులు మంజూరు చేస్తే పాలకులు, కాంట్రాక్టర్ లు రోడ్డులు సరిగా వెయ్యకుండా ప్రభుత్వం ధనం జేబుల్లో వేచుకున్నారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న వైస్సార్సీపీ పార్టీ, అవనీతి జరుగుతుంది అనీ ధర్నాలు, నిరసనలు చేసి ఇప్పుడు అధికారంలోకి వచ్చి అవనీతి అంతుతెలుస్తాం అన్న నాయకులు పెదవి విప్పకుండా, పాడు అయిపోయిన రోడ్డులు బాగు చేయించకుండా గాలికి వదిలి వెయ్యటం చాలా బాధాకరం. అసలు అవనిగడ్డ నియోజకవర్గంలో ఆర్ అండ్ బీ శాఖ ఉందా, లేదా? ఈ ప్రభుత్వంలో ఆ శాఖ తీసివేశారా? అవనిగడ్డ మండలంతో పాటు మిగలిన 5 మండలాల్లో



ప్రధాన రోడ్డులు పరిస్థితి ఇలా ఉంటే అంతర్గత రోడ్డులు పరిస్థితి చాలా దారుణంగా ఉంది. కాబట్టి నియోజకవర్గ ఎంఎల్ఏ, అధికారులు ఈ సమస్యలపై వెంటనే స్పందించి రోడ్డులు బాగుచేయించాలన్నారు. ముఖ్యంగా అవనిగడ్డ నుండి కోడూరు వెళ్ళే ప్రధాన రహదారి రోడ్డు పరిస్థితి సామాన్య ప్రజలు ప్రయాణం చెయ్యలేని పరిస్థిలో పెద్ద పెద్ద గొయ్యాలు పడి ప్రజలు, వాహనాలు తీరగలేని పరిస్థితిలో ఈ రోడ్డు ఉన్నది. ఈ ప్రధాన మెయిన్ రోడ్డు విషయంలో అధికారులు, పాలకులు పట్టించుకోకపోతే, నియోజకవర్గంలో అన్నీ మండల ప్రధాన కేంద్రాలలో జనసేన పార్టీ ప్రజలు సహకారంతో నిరసన దీక్షలు చేస్తామని జరుగుతుంది అనీ అధికారులుకు, పాలకులకు హెచ్చిరిస్తున్నాము. వెంటనే రోడ్డులు బాగుచేయించాలనీ స్పందన కార్యక్రమం సందర్భంగా అవనిగడ్డలో ఆర్ అండ్ బీ డీఈ వరలక్ష్మిని కలిసి రోడ్డులు పరిస్థితి వివరించి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. అనంతరం అవనిగడ్డ ఎండీఓనీ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప కార్యదర్శి షరీఫ్, జనసేన పార్టీ మహిళా నాయకురాలు మక్కిన విజయ కుమారి, బాబులు, జనసేన పార్టీ నాయకులు చెన్నగిరి సత్యనారాయణ, సిద్దినేని అశోక్ నాయడు, రాజనాల వీరబాబు, తోట ఆంజనేయులు, అన్నపరెడ్డి ఏసుబాబు, చందు, మడమల రంజిట్ కుమార్, నాంచారయ్య, ఎంపీటీసీ అభ్యర్థులు కటికల వసంత, భాను, శ్రీమన్నారాయణ, బీ లోలక్షుడు, పప్పు శెట్టి శ్రీనివాస్, ప్రశాంత్, పృధ్వీ , గౌస్, పసుపులేటి రవి కుమార్, లంక రవి, తోట మురళీ కృష్ణ, బాధర్ల నాగమల్లీశ్వరరావు, తోట నాగరాజు, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుడికి ఆర్థిక సహాయం



**ఎచ్చెర్ల, (జనస్వరం) :** అల్లినగరం గ్రామానికి చెందిన గేదల చిన్నారావు యాక్షడెంట్ కారణంగా రెండు కాళ్ళు కోల్పోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ కువైట్ సభ్యులు, జనసేనపార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజుని పురస్కరించుకుని గేదల చిన్నారావు అనే నిరుపేద కుటుంబానికి తాలబత్తుల పైడిరాజు పిలుపు మేరకు జనసేన పార్టీ కువైట్ సభ్యులు రాపాక కళ్యాణ్ శ్రీను ఆర్థిక సహాయంతో, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ కార్యక్రమ నిర్వహణ రాష్ట్ర కో ఆర్డినేటర్, సయ్యద్ విశ్వక్ సేన్ చేతులు మీదగా ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకుల అందజేయడం జరిగింది. ఈ నిరుపేద కుటుంబాన్ని దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరడం జరిగింది. ఆ కుటుంబం జనసేన పార్టీ కువైట్ నాయకులు యర్రంశెట్టి హరిబాబు, రాయల్, గంగారపు చంద్రశేఖర్‌కి కృతజ్ఞత తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు బర్నల దుర్గారావు, కొప్పు సింహాచలం, రొంగలి ఈశ్వర్, గేదల రాంబాబు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మదర్ థెరిస్సా జయంతి వేడుకలు



**నర్సీపట్నం రూరల్, (జనస్వరం) :** మధర్ థెరిస్సా జయంతిని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త రాజాన వీరసూర్యచంద్ర, మదర్ థెరిస్సా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ గూదెపు తాతబాబు ఆధ్వర్యంలో మధర్ థెరిస్సా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం పెదబొడ్డేపల్లిలోని నిరాశయుల ఆశ్రమంలో ఉన్న వారందరికీ పండు, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ సేవా భావం కలిగిన ఏకైక పార్టీ జనసేన పార్టీ అని అన్నారు. సేవా భావం కలిగిన వ్యక్తి మధర్ థెరిస్సా అడుగుజాడల్లో అందరూ నడుచుకోవాలన్నారు. అనంతరం మధర్ థెరిస్సా ట్రస్టు సభ్యులు పెదబొడ్డేపల్లి బ్రహ్మణ వీధిలో వున్న రామాలయం వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నర్సీపట్నం గ్రామీణ అధ్యక్షుడు వూడి చక్రవర్తి, గ్రంధి కృష్ణ, నరేష్, వెంకటకృష్ణ, చల్లా సతీష్, సిహెచ్. మల్లేష్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## నందలూరు గ్రామ వాలంటీరీకి ఆర్థిక సాయం

**నందలూరు, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ కువైట్ వారు నిర్వహిస్తున్న 30 రోజులు 30 కార్యక్రమాలలో భాగంగా నందలూరులో వాలంటీర్‌కు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇటీవల ఆగష్టు 15న 75వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని వేడుకలు నిమిత్తం జాతీయ జెండాతో పాటు సామగ్రిని తీసుకొని వస్తూ దురదృష్ట వశాత్తు ప్రమాదానికి



గురైన గ్రామ వాలంటీర్ మల్లెం హరిరాయల్. నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీలో గ్రామ వాలంటీరీగా పనిచేస్తున్న మల్లెం హరిరాయల్ కు తన మిత్రుడు జనసేన పార్టీ కువైట్ సభ్యుడు కొట్టే శ్రీహరి మరియు కువైట్ జనసేన సభ్యులు యం.సురేష్, పుల్లంపేట శివ రూ.20,000 అర్థిక సాయం చేశారు.

# లేటరైట్ తవ్వకాలు వద్దే వద్దు



### నర్సీపట్నం జనసేన నాయకులు

నర్సీపట్నం, (జనస్వరం) : జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇంఛార్జ్ రాజానా వీర సూర్య చంద్ర వద్దకు సరుగుడు, సిరిపురం, అసనగిరి, సుందరపు కోట గిరిజనులు నర్సీపట్నం జనసేన పార్టీ ఆఫీసు వద్దకు వచ్చి లేటరైట్ తవ్వకాలకు మేము వ్యతిరేకంగా ఉన్నాము. మాకు మద్దతుగా జనసేన పార్టీ అండగా ఉండాలని కోరడం జరిగింది. గిరిజనుల విజ్ఞప్తి మేరకు లేటరైట్ క్వారీ వద్దకు నర్సీపట్నం నియోజకవర్గం జనసేన టీంతో పరిశీలన కోసం వెళ్లడం జరిగిందని క్వారీకి సమీపంలో ఉన్న గ్రామాలు సుందరపు కోట, అసనగిరి, సిరిపురం గ్రామాల గిరిజనులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని తదుపరి గిరిజనులతో కలిపి లేటరైట్ తవ్వకాలు జరిగే ప్రదేశానికి వెళ్లి గిరిజనులతో పాటుగా ధర్నా చేయడం జరిగిందని సూర్య చంద్ర తెలిపారు. లేటరైట్ క్వారీకి మూడు కిలోమీటర్ల దూరంలో ఉండే అసనగిరి గ్రామస్తులు తమ ఆవేదన వెలిబుచ్చారు. లేటరైట్ తవ్వకాల వల్ల క్రింది గ్రామాల కంటే మా గ్రామానికి ఎక్కువ ముప్పు ఉందని తాగునీటికి ఇబ్బందులు తప్పవని కాలుష్యంతో పంటల దిగుబడి తగ్గిపోతుందని అటవీ ఫలసాయం ఇక అందే పరిస్థితి లేదని ప్రజల జీవితాలపైన పర్యావరణ ప్రభావం చూపించే ఇలాంటి క్వారీలు నిర్వహించవద్దని గిరిజనులు జనసేన పార్టీ వారితో మాకు మద్దతుగా ఉండాలని విన్నవించుకున్నారు. ఇదివరకే ఒక క్వారీ లీజ్ కి ఇస్తే మా గ్రామస్తులందరూ వ్యతిరేకించి ఆ క్వారీ లీజులు రద్దు చేయించాము. మరల ఈ ప్రదేశంలో తవ్వకాలు జరుగుతుంటే మేము పడిన శ్రమ అంతా వృధా అయిపోయిందని ఆవేదనతో జనసేన పార్టీ వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్య చంద్ర వెంట నర్సీపట్నం గ్రామీణ అధ్యక్షుడు పూడి చక్రవర్తి, జనసేన ముఖ్య నాయకులు కూడా గిరిజన గ్రామాలను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని లేటరైట్ తవ్వకాల వల్ల వారు ఎంత నష్టపోతారు వాటికి సంబంధించిన విషయాలపై జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి లేటరైట్ తవ్వకాలు జరపకుండా మాకు సహాయపడాలని అక్కడ గిరిజనులు విన్నవించుకున్నారు. గిరిజన నాయకుడు కాసు బాబు మాట్లాడుతూ లేటరైట్ పేరుతో పర్యావరణ ముప్పు కలిగిస్తున్నారని వేలాది చెట్లు తొలగించారని 2009లో గ్రామ సభ తీర్మానంతో 2021 నుంచి 2041 వరకు లీజుకు ఎలా అనుమతిస్తారని ప్రశ్నించారు? గిరిజన నాయకుడు నూకరాజు మాట్లాడుతూ బమిడికాలొడ్డి కొండపైన లేటరైట్ తరలించడానికి సుమారు ఆరు కిలోమీటర్లు మేర రహదారి నిర్మాణం చేశారని ఆ రహదారి నిర్మాణంలో నేల కూలిన చెట్లు ఆనవాలు లేకుండా రాత్రి రాత్రి మీద తరలించారని అన్నారు. భారీ వృక్షాలతో నిండుగా ఉండే ఈ ప్రాంతం లేటరైట్ తవ్వకాలతో కనుమరుగవుతుందని మా పిల్లల భవిష్యత్తు ఏం కావాలని గిరిజనులు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయం గూర్చి రెవెన్యూ అధికారులు అటవీశాఖ అధికారులు మైనింగ్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి లేటరైట్ తవ్వకాలను నిలిపివేయాలని లేనిపక్షంలో మా జనసేన అధినేత దృష్టికి తీసుకుని వెళ్లి అతి త్వరలోనే పవన్ కళ్యాణ్ని రప్పించి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం గ్రామీణ అధ్యక్షుడు పూడి చక్రవర్తి, వెంకటరమణ, పోతురాజు, వేగిశెట్టి శ్రీను, అసనగిరి సింధూరపు కోట సిరిపురం గిరిజన గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్పై ప్రజల్లో వ్యతిరేకత పెరిగింది

### ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్



ఒంగోలు, (జనస్వరం) : రాష్ట్ర ప్రభుత్వ అడ్డగోలు చెత్త పన్ను దోపిడీపై ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ అన్నారు. ఈ సందర్భంగా షేక్ రియాజ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అసెంబ్లీ సాక్షిగా సీఎం జగన్ మోహన్ రెడ్డి చేసిన ప్రసంగాన్ని గుర్తుచేశారు. 2021 జులై 8 వైఎస్ఆర్ జయంతి నుండి సామాజిక పింఛన్లు రూ.2250లు నుండి రూ.2500లు ఇస్తామన్న సంగతి ఇప్పుడేమైందని నిలదీశారు. ఆర్థికంగా దివాళా తీసిన రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు సక్రమంగా జీతాలు ఇవ్వలేక చెత్తపై కూడా జెఎస్టీ (జగన్ శానిటరీ ట్యాక్స్) పన్ను విధిస్తూ దేశంలోనే అభాసుపాలైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మిగిలిందని ఎద్దేవా చేసారు. ఇలాంటి అడ్డగోలు దోపిడీలతో పరిపాలన సాగిస్తూ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై ప్రజా వ్యతిరేకత తీవ్రంగా పెరిగిపోయిందన్నారు. రానున్న కాలంలో రాష్ట్రానికి కాబోయే సీఎం పవన్ కళ్యాణ్ అని, ఇలాంటి అడ్డగోలు విధానాలు లేకుండా ప్రజారంజక పాలన అందించే సత్తా ఉన్న నిజాయితీ నాయకులు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అని పునరుద్ఘటించారు.

## ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



కదిరి, (జనస్వరం) : మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని కదిరి టౌన్ నందు మాధవ గురుకులంలో జేపీసీ అల్ నియోజకవర్గం సభ్యులు కుటాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ హాజరై అక్కడ ఉన్న పిల్లల సమక్షంలో కేక్ కోసి, ఆ తర్వాత మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరంజీవి సినిమాలలోనే కాకుండా సేవా కార్యక్రమాలలో అంటే రక్తదానం, నేత్రదానం, అలాగే ఈ కరోనా విపత్కర సమయంలో ఆక్సిజన్ అందక సతమతమయ్యే తెలుగు ప్రజలను దృష్టిలో పెట్టుకొని తన సొంత నిధులతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో ఆక్సిజన్ బ్యాంకు ఏర్పాటు చేసి ఎన్నో ప్రాణాలను కాపాడిన చిరంజీవి కలకాలం ఆయురారోగ్యాలతో చిరంజీవి గా ఉండాలని అలాగే ఆయన అభిమానులు గా ఆయన అడుగుజాడల్లో మేము నడుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేపీసీ అల్ నియోజకవర్గం టీమ్ సభ్యులు, రామ్ చరణ్ యువ ఫౌండేషన్ టీమ్ సభ్యులు, కదిరి జన సైనికులు, మెగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలోకి భారీగా చేరికలు



పాయకరావుపేట, (జనస్వరం) : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్కళ్యాణ్ ఆశయాలు, సిద్దాంతాలు నచ్చి రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలోని రాజయ్య పేట గ్రామం నుంచి జనసేనలోకి 150 మంది వివిధ పార్టీల నాయకులు ఒకేసారి చేరడం జరిగింది. వారందరికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశంకర్ని ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్దాంతాలు నచ్చి జనసేన పార్టీలోకి చేరడం మంచి శుభపరిణామమన్నారు. వైసిపి ప్రభుత్వము పై రాష్ట్ర ప్రజలు తీవ్ర అసంతృప్తిగా ఉన్నారన్నారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ ఆశయాలు, సిద్దాంతాలును ప్రజల్లోకి తీసుకెళ్లి పవన్ కళ్యాణ్ని ముఖ్యమంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా పని చేయాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పిక్కి లక్ష్మమ్మ, సత్తియ్య, వారి మూడు తరాల కుటుంబ సభ్యులందరూ సుమారు 150 మంది పైనే మన జనసేన పార్టీలో చేరినారు. పిక్కి తాతారావు, పిక్కి రాంబాబు, పిక్కి దేవుడు, పిక్కి కోదండరావు, పిక్కి రమణ, పిక్కి వెంకటేష్, పిక్కి గురుమూర్తులు, పిక్కి గోపి, పిక్కి రాము, పిక్కి కాశి, పిక్కి దేవరాజు, పిక్కి రాము, చేపల రామకృష్ణ, చోడిపల్లి గోవిందు పాల్గొన్నారు.

### సందీప్ పంచకర్లకి మద్దతుగా

## జనసేన భగత్ సింగ్ విద్యార్థుల విభాగం దీక్ష

భీమిలి, (జనస్వరం) : జనసేనపార్టీ భగత్ సింగ్ విద్యార్థి విభాగం కన్వీనర్ భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ డా. సందీప్ పంచకర్ల గారు మహిళలపై దాడులను ఖండిస్తూ "ఆడబిడ్డల కోసం ఆత్మగౌరవ దీక్ష" చేపట్టారు. అయనకు మద్దతుగా జనసేన పార్టీ ముస్లిం మైనారిటీ జనసేన భగత్ సింగ్ విద్యార్థి విభాగం నాయకులు షరీఫ్ పొన్నూరు నియోజకవర్గంలోని అయన స్వగృహం నందు నిరసన తెలియజేయడం జరిగింది. మీడియా మిత్రలతో ఆయన మాట్లాడుతూ ఆడవాళ్లపై జరుగుతున్న అన్యాయలను ఖండిస్తూ ఈ ప్రభుత్వం ఏమి చేస్తున్నది? నిద్ర పోతుందా? అని ప్రశ్నించారు. దిక్కు లేని దిశా చట్టం తెచ్చి అది చేస్తున్నాం. ఇంత మందికి శిక్ష వేసాం అంటున్నారు. అసలు ఆ చట్టం అమలు జరిగిందా ? చట్టం అయిందా? మీ భజన మీదే ప్రజల ప్రాణాలు గాల్లో కలిపేస్తున్నారంటూ మండిపడ్డారు. మా జనసేన పార్టీ అధినేత వస్తేనే మార్పు వస్తుంది, ఆడవాళ్లకు రక్షణ వస్తుందన్నారు. టీడీపీ, వైసీపీలు అన్యాయం జరిగిన ఆడవాళ్లకు న్యాయం చేయకపోగా శవ రాజకీయాలు చేస్తున్నారు. టీడీపీకి అంత చిత్త శుద్ధి ఉంటే సుగాలి ప్రీతి అన్యాయం ఎందుకు చేశారు? ఇప్పుడు మీరు వచ్చి రాజకీయం చేస్తారా అంటూ టీడీపీ, వైసీపీపై మండిపడ్డారు.

### దారం గోపి తల్లిదండ్రులను

## పరామర్శించిన జనసేన నాయకులు



కృష్ణా, (జనస్వరం) : కృష్ణాజిల్లా నందిగామ మండలం అనాసాగరం హై స్కూల్లో విద్యుత్ షాక్తో మృతి చెందిన దారం గోపి అనే విద్యార్థి తల్లిదండ్రులను కృష్ణా జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ పరామర్శించారు. తల్లిదండ్రులను ఓదార్చి మీకు జనసేన పార్టీ అండగా ఉంటుందని రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలతో వెట్టి చాకిరీ చేయించడం నేరం అయినప్పటికీ ఉపాధ్యాయుల ఇలా చేయడం దారుణం అని తెలిపారు. నాడు నేడు పనులతో నిధుల ఖర్చు పెట్టడం కాదు, పాఠశాల శుభ్రం కోసం ఒకరిని నియమించాలన్నారు. పాఠశాలలో వాచ్ మెన్ ఉండి ఉంటే గోపి ప్రాణాలతో ఉండేవాడు అని అన్నారు. ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలు కోసం కాదు శాశ్వత పరిష్కారం కోసం నిధులు ఖర్చు చేయాలన్నారు. గోపి కుటుంబానికి అధికారులు, నాయకులు ఇచ్చిన హామీలను 30 రోజులలో నిలబెట్టుకోవాలని రామకృష్ణ అన్నారు. వీటిలో ఏ ఒక్క హామీ నెరవేర్చకపోయినా జనసేన పార్టీ తరుపున ఆందోళనలు చేపడతామని బండ్రెడ్డి రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితురులు పాల్గొన్నారు.

### భారతమాత విగ్రహాన్ని

## వెంటనే ఏర్పాటు చేయాలి

### జనసేన నాయకుడు చెంగారి శివప్రసాద్



రాజంపేట, (జనస్వరం) : తాడేపల్లిలో తొలగించిన భారతమాత విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని జనసేన నాయకుడు చెంగారి శివ ప్రసాద్ డిమాండ్ చేశారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ 75వ స్వాతంత్య్రం దినోత్సవం రోజున జనసేన నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ మనం ముందు దేశాన్ని గౌరవిద్దాము, తరువాత జనసేన పార్టీ అన్నట్టుగా తెలియజేశారని జనసేన నాయకులకు గుర్తు చేశారు. ఇకనైనా రాష్ట్ర ప్రజలు ఆలోచించుకొని సరియైన నాయకున్ని ఎన్నుకోవాలని వారు కోరారు. జననాయకుడు పవన్ కళ్యాణ్ ఒక్కరే అని తెలిపారు. తొలగించిన భారతమాత విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ తరపున చెంగారి శివప్రసాద్ కోరారు.

# జీవో నంబర్ 216 ని వెంటనే రద్దు చేయాలి

**ఆత్మకూరు, (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాలలో భాగంగా, వారం రోజుల పాటు వివిధ ప్రజా సమస్యలపై ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ పోరాడాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా దశాబ్దాలుగా దగాపడ్డ చుక్కల భూముల అన్నదాతలకు అండగా ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో పోరుబాటకు శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ చుక్కల భూముల రైతన్నల విషయానికి వస్తే తరతరాలుగా వంశపారంపర్యంగా దాన, విక్రయ, వినిమయ తాధాతి సంపూర్ణ హక్కులతో సాగుచేసుకుంటున్న భూమిని, జీవో నెంబర్ 216తో, 2016వ సంవత్సరం ప్రభుత్వ నిషేధిత భూముల జాబితాలో చేర్చడం జరిగింది. భూమి అనేది అన్నదాత ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం. అన్నదాత ఆత్మగౌరవాన్ని అపహాస్యం చేస్తూ రాజ్యాంగం ప్రసాదించిన ఆస్తి హక్కును కాలరాస్తూ రైతన్న గుండెల్లో దింపిన గునపం, ఈ జీవో నెంబర్ 216 అని అన్నారు. ఎండనక, వాననక, రాత్రనక పగలనక, ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర రాక పోయినా, అతివృష్టి అనావృష్టి పరిస్థితులలో సర్వస్వం కోల్పోయినా, సమస్త మానవ జాతి మనుగడ




కోసం తాను మట్టిలో కలిసే వరకు మట్టితో కలిసి పనిచేసే అన్నదాత నుదుటన రాసిన మరణశాసనం ఈ జీవో నెంబర్ 216. వాస్తవానికి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సృష్టించబడిన ఈ సమస్యను రాష్ట్ర విభజన అనంతరం, తెలంగాణ ప్రభుత్వం అన్నదాతలకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా ప్రభుత్వమే తమ దగ్గర ఉన్న సమాచారాన్ని ఆధారం చేసుకుని ఈ సమస్యను సుమోటోగా పరిష్కరించడం జరిగింది. కానీ ఇందుకు విరుద్ధంగా మన రాష్ట్ర ప్రభుత్వం 2016 వ సంవత్సరంలో యిచ్చిన జీవో నెంబర్ 216 అన్నదాతల పాలిట అశనిపాతంగా తయారైంది. ప్రస్తుతమున్న ఈ ప్రభుత్వం ఒక్క కర్నూలు జిల్లాలో మాత్రమే తెలంగాణ తరహాలో సుమోటోగా ఈ సమస్యను పరిష్కరించారు. ఇక్కడ అన్ని రాజకీయ పార్టీలు, మేధావులు ఆలోచించవలసిన విషయం ఒకటి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాలకు కలిపి ఒక చట్టాన్ని చేస్తే కర్నూలు జిల్లాలో ఒకలా మిగిలిన 12 జిల్లాల్లో ఒకలా ఎలా అమలు పరుస్తున్నారు. ఇది ఎక్కడి రాజ్యాంగం? ఇప్పటికైనా మిగిలిన జిల్లాల్లో కూడా కర్నూలు జిల్లా తరహాలోనే ఈ సమస్యను సుమోటోగా పరిష్కరించాలని, లేకపోతే చుక్కల భూముల రైతన్నల పాలిట యమపాశంలా తయారైన ఈ జీవోను పూర్తిగా రద్దు చేయాలని జనసేన పార్టీ తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులతో పాటు, భారతీయ జనతా పార్టీ నాయకులు చెరుకూరి రమణప్ప నాయుడు, నలిశెట్టి శ్రీనివాసులు, కొలగాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈ-కేవైసీ ఆధార్ సెంటర్లు పెంచండి

### కదిరి జనసేన పార్టీ ఇంఛార్జ్ భైరవ ప్రసాద్



కదిరి, (జనస్వరం) : ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఆధార్ కార్డు లింక్ అప్ చేయుటకు వేలిముద్రలు వేయాలని, ఈ నెలాఖరు వరకు గడువు ఇవ్వడం, వేయించుకొని వారికి వచ్చే నెల నుంచి రేషన్, పింఛన్లు రద్దు చేస్తామని అని చెప్పడం దారుణం అని జనసేన పార్టీ ఇంఛార్జ్ భైరవ ప్రసాద్ తెలియజేశారు. అనంతపురం జిల్లాలో కేవలం 130 సెంటర్లో మాత్రమే పెట్టి అది ఈ నెలాఖరు వరకు గడువు ఇవ్వడం చాలా దారుణమని, సెంటర్లు పెంచి, గడువును కూడా పెంచాలని జనసేన పార్టీ తరఫున ప్రభుత్వాన్ని కోరుతున్నామని లేనియెడల లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోతారని తెలియజేశారు. చాలామంది వృద్ధులు, పిల్లలు ఆధార్ కార్డు లేని వారు చాలామంది ఉన్నారని వారందరినీ వాలంటీర్ల ద్వారా గుర్తించి వారికి వృద్ధాప్య పింఛన్లు, రేషన్ ఇవ్వాలని వారు కోరారు. అలాగే ఆధార్ సెంటర్ నందు సేకరణ సమయంలో చాలా పెద్ద సంఖ్యలో రాత్రి వేళల్లో కూడా ప్రజలు బారులు తీరి ఉన్నారని, వాటిని సెంటర్లో పెంచి గడువిస్తే మంచిదని తెలియజేశారు. ఆధార్ లింక్ అప్ కానీ వారికి రేషన్, పింఛన్లు ఇవ్వమని చెప్పడం ప్రజలను మోసం చేయడమే అవుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంజి బాబు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లలో కోత.. చెత్త పన్ను వేత.. దారుణం

### జనసేన నాయకుడు కేతంరెడ్డి వినోద్ రెడ్డి



నెల్లూరు, (జనస్వరం) : రాష్ట్ర ప్రభుత్వ అడ్డగోలు చెత్త పన్ను దోపిడీపై జనసేన పార్టీ నెల్లూరు సిటీ కార్యాలయంలో నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అసెంబ్లీ సాక్షిగా సీఎం జగన్ మోహన్ రెడ్డి చేసిన ప్రసంగాన్ని గుర్తు చేశారు. 2021 జులై 8 వైఎస్ఆర్ జయంతి నుండి సామాజిక పింఛన్లు రూ.2250లు నుండి రూ.2500లు ఇస్తామన్న సంగతి ఇప్పుడేమైందని నిలదీశారు. ఆర్థికంగా దివాళా తీసిన రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు సక్రమంగా జీతాలు ఇవ్వలేక చెత్తపై కూడా జెఎస్టీ (జగన్ శానిటరీ ట్యాక్స్) పన్ను విధిస్తూ దేశంలోనే అభాసుపాలైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మిగిలిందని ఎద్దేవా చేసారు. సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం సామాజిక పింఛన్లు 2500 రూపాయలుగా పెంచి ఇవ్వాల్సింది పోయి అలా పెంచక వారు ఇచ్చే రూ.2250లలో కూడా మూడు నెలల చెత్త పన్ను రూ.180లు కట్ చేసి గుడిసెల్లో నివసించే వృద్ధులకు, వితంతువులకు రూ.2070లు ఇవ్వడం దుర్మార్గమైన దోపిడీ చర్యగా అభివర్ణించారు. నెలకు రూ.3000లు పింఛన్ పొందే వికలాంగులకు కూడా చెత్త పన్ను రూ.180లు కట్ చేసి రూ.2820లు ఇవ్వడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. ఈ పన్ను కోతలకు సంబంధించిన ఆధారాలను రశీదులతో సహా కేతంరెడ్డి మీడియా ముందుంచారు. ఇలాంటి అడ్డగోలు దోపిడీలతో పరిపాలన సాగిస్తూ సీఎం జగన్ మోహన్ రెడ్డి గారిపై ప్రజా వ్యతిరేకత తీవ్రంగా పెరిగిపోయిందన్నారు. రానున్న కాలంలో రాష్ట్రానికి కాబోయే సీఎం పవన్ కళ్యాణ్ అని, ఇలాంటి అడ్డగోలు విధానాలు లేకుండా ప్రజారంజక పాలన అందించే సత్తా ఉన్న నిజాయితీ నాయకులు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అని కేతంరెడ్డి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కాకు మురళీరెడ్డి, మోషె, శ్రీను ముదిరాజ్, జీవన్, జయరాజ్, వెంకట్, ఖాదర్ బాషా, చరణ్, ఈశ్వర్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రకాశం పంతులు జయంతి వేడుకలు



ప్రకాశం, (జనస్వరం) : ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ సూచన మేరకు టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఒంగోలు లోని లాయర్ పేట రైతు బజార్ ఎదురు గల ప్రకాశం పంతులు విగ్రహానికి పూల మాలాలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ జనసేన నాయకులు వల్లంశెట్టి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రకాశం పంతులు గారి జయంతి సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో నివాళ్ళు అర్పించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో ప్రకాశం పంతులు స్ఫూర్తి తో ముందుకు వెళ్తామన్నారు. ప్రకాశం జిల్లా జనసేన పార్టీ మీడియా ఇంఛార్జ్ కళ్యాణ్ ముత్యాల మాట్లాడుతూ ప్రకాశం పంతులు 150వ జయంతి సందర్భంగా నివాళ్ళు అర్పించడం జరిగిందన్నారు. మహనీయుడు ప్రకాశం పంతులు చూపిన బాటలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వం లో ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్ సారథ్యంలో రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాడతామని తెలియజేసారు. ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బొందిల శ్రీదేవి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగింది. ఆ మహనీయులు చూపిన బాటలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ సారథ్యంలో మహిళా సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, జనసేన పార్టీ ప్రకాశం జిల్లా కార్యదర్శి రాయని రమేష్, నరహరి సాంబయ్య, బండారు సురేష్, మేడిశెట్టి సుబ్బారావు, మోహన్, చంగల శెట్టి సుధాకర్, ఈదుపల్లి గిరి, భూపతి రమేష్, మధు బొందిల, శ్రీనివాస్ పెర్నమిట్ట, ఇర్ఫాన్, అవినాష్ నాయుడు, చిన్న రాజా, నాగరాజు, మరియు జనసేన వీర మహిళలు ప్రమీల, కోమలి తదితరులు పాల్గొన్నారు.

### జనసేన పార్టీలో చేరిన

## వానపల్లి గ్రామ ప్రజలు

**కొత్తపేట, (జనస్వరం) :** అధికారం లేకపోయినా, జనసేనాని ఆశయాలు నచ్చి, జనసేన పార్టీకి అండగా నిలిచి, ఆత్మీయతను పంచిన వానపల్లి గ్రామ పెద్దలకు, యువకులకు ప్రత్యేక అభినందనలు తెలిపినా కొత్తపేట ఇంఛార్జ్ బండారు శ్రీనివాస్, తూర్పు గోదావరి జిల్లా, కొత్తపేట నియోజక వర్గం, ప్రముఖ నాయకులు, జనసేన ఇంఛార్జ్ బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ, కొత్తపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ, ఎంతో బలోపేతం అయిందని, రాష్ట్రములో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, ఆలోచనలు, దయాగుణం మానవత్వం కలిగిన మనసున్న మారాజుగా, ప్రజల హృదయాలను గెలుచుకుంటున్నారని, ఓటమి గెలుపు ఎలాంటి వ్యక్తికైనా ఉంటాయని, ఓడినా, గెలిచినా, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే గొప్ప నాయకుడు, జనసేన అధినేత అని, మచ్చలేని నాయకుడుగా, అవినీతి మరక లేని నాయకుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అని అన్నారు.జనసేన పార్టీలోకి చేరడానికి ముందుకు వచ్చిన, వానపల్లి గ్రామ పెద్దలకు,యువకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. జనసేన పార్టీకి వానపల్లి గ్రామం నుంచి సేవలందించడానికి, బీసీ సోదరులు, ఎస్సీ సోదరులు, ఓసి సోదరులు అధిక సంఖ్యలో రావడం ఎంతో శుభ పరిణామమని, మీ అందరి అభిమానం వెలకట్టలేనిది, జనసేన పార్టీ అందరి పార్టీ అని, జనసేనాని అందరి వాడు అని, జనసేన పార్టీ ప్రతి ఒక్కరిని ఆదరించే పార్టీ అని, ప్రతి ఒక్కరి సేవలను తప్పక గుర్తు పెట్టుకుంటామని, ఈ సందర్భంగా బండారు శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వానపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాల సందర్భంగా జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ వారి ఆధ్వర్యంలో

**18వ రోజు సేవా కార్యక్రమాలు**



జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ ఆధ్వర్యంలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలో భాగంగా 18వ రోజు రాజంపేట నియోజకవర్గం గుండ్లూరు పాఠశాలలో పుస్తకాలు పంచడం జరిగింది. జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ గౌరవ సభ్యుల దాతలు షైక్ సలీమ్, షైక్ కరీమ్ బాష సహకారంతో రాజంపేట నియోజకవర్గం గుండ్లూరు కోనరాజుపల్లిలోని స్కూల్, గుండ్లూరి బాలబడి పిల్లలకి, ఆ ఊరి గ్రామ పెద్దలు, హెడ్ మాస్టర్ జితేంద్ర సార్ అక్కడి ఉపాధ్యాయు రాలు చేతుల మీదగా నందలూరు జనసైనికుల ఆధ్వర్యంలో స్కూల్ పిల్ల లకి చదువుకొనుటకు పుస్తకాలు, పెన్నులు, ప్లేటులు, స్లేట్ లు పంపిణి చెయడం జరిగింది. అక్కడి పిల్లలు గ్రామ పెద్దలు జనసేన ఎన్ఆర్ఐ సేవా సమితి కువైట్ వారికి, దాతలకు, రాంచందర్ నాయక్‌కి పగడాల అంజన్ కుమార్‌కి, కాంచన శ్రీకాంత్‌కి, దండు చంద్రశేఖర్‌కి, మాదాసు నరసింహ, నందలూరు జనసైనికులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గురివిగారి వాసు, ఈశ్వర్, నాగ ఆర్య, మంకు వెంకటేష్, సిద్దిక్, కళ్యాణ్, నరహరి తదితరులు పాల్గొన్నారు.

**19వ రోజు సేవా కార్యక్రమాలు**



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన మాసోత్సవాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ వారి ఆధ్వర్యంలో 30 రోజులు 30 సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 19వ సేవా కార్యక్రమం ఆదివారం చిట్వేలి మండల పరిధిలోని మారుమూల గిరిజన కాలనీ అయిన ఇందిరమ్మ ఎస్‌టి కాలనీలో 40 కుటుంబాలకు జనసేన నాయకుడు మాదాసు నరసింహ దాతృత్వంతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ యువ నాయకులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు సహాయం చేయడం కోసం తమ వంతుగా ఎల్ల వేళల కృషి చేస్తామని తెలిపారు. అలాగే సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని గిరిజనులు చేత కేక్ కటింగ్ చేపించి మిఠాయిలు పంచుకుని ఆనందంగా జరుపుకున్నారు. సేవ చేయడానికి అధికారం అవసరం లేదని బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్, ఆక్సిజన్ బ్యాంక్ ఇలా చేతల్లో చేసి నిరూపించిన చిరంజీవికి గిరిజన వాసులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే గిరిజనులను గుర్తించి ఇంత దూరం వచ్చి సహాయం అందించిన జనసేన పార్టీ నాయకులకు మరియు చిరంజీవి అభిమానులకు గిరిజనులు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నాయకులు పురం సురేష్, నాగిశెట్టి నాగేంద్ర, దండు రమేష్, సువ్వారపు భానుప్రకాశ్, సువ్వారపు హరిప్రసాద్, ఈడిగపల్లి నాగేంద్ర, బాలు సుంకర నవీన్, జబీద్ తదితరులు పాల్గొన్నారు.

**20వ రోజు సేవా కార్యక్రమాలు**

జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ ఆధ్వర్యంలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలో భాగంగా 20వ రోజు చంద్రగిరి నియోజకవర్గం దామలచెరువు వాసుకి ఆర్థిక సహాయం చేశారు. జనసేన ఎన్నారై సేవాసమితి గౌరవ సభ్యులు కొరివి సుబ్బ నరసయ్య,




కోల మురళి, కాంచన శ్రీకాంత్, గంగాధర్ రమేష్ వీరందరి సహాయంతో దామలచెరువు గ్రామస్తునికి కోవిడ్ 19, బ్రెయిన్ వ్యాధితో బాధపడుతుంటే 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జనసేన కార్యదర్శి నజీర్ విచ్చేసి ఆయన చేతుల మీద వాళ్ల కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. అందరికి ఎంతో గొప్ప మనసుతో మానవ సేవే మాధవ సేవ అని భావించి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న జనసేన ఎన్నారై సేవా సమితి సభ్యులకు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జనసేన ఎన్నారై సేవా సమితి అధ్యక్షులు రామచంద్రనాయక్, అంజన్ కుమార్‌కి కాంచన శ్రీకాంత్‌కి చంద్రశేఖర్‌కి మాదాసు నరసింహులుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోహెల్, దినేష్, వాసు నవ్వ మూన్, నాగూర్, షాజహాన్, మన్సూర్ రహమతుల్లా, సుబ్రహ్మణ్యం కార్యకర్తలు పాల్గొన్నారు.

**21వ రోజు సేవా కార్యక్రమాలు**




జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ ఆధ్వర్యంలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలో భాగంగా 21వ రోజు రాజంపేట నియోజకవర్గం సుండుపల్లిలో నిరుపేదలకు కుట్టుమిషన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జనసేన నాయకులు ఓబులేష్ రెడ్డి, రాణి ఒంటేరు, రాజా చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుండుపల్లి జనసేన నాయకులు ఓబులేష్ మాట్లాడుతూ నిరుపేద మహిళలకు అండగా ఉండేందుకు జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయని, ఈ సందర్భంగా అధ్యక్షులు రామచంద్ర నాయక్, ఉపాధ్యక్షులు పగడాల అంజన్ కుమార్, నాయకులు కంచన శ్రీకాంత్, మాదాసు నరసింహ, దండు చంద్రశేఖర్, జిగిని ఓబులేష్ కు తన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా జనసేన వీర మహిళ రెడ్డి రాణి మాట్లాడుతూ కువైట్ లో ఉంటూ మాతృభూమికి, జనసేన బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్న జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ సభ్యులందరూ ఎంతో ధన్యులని, ఈ సందర్భంగా దాత జిగిరి ఓబులేష్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. పార్టీ నాయకులు రాజా మాట్లాడుతూ కోవిడ్ లాక్ డౌన్ నాటి నుండి నేటివరకూ అవిశ్రాంతంగా సేవలు అందించడం ఎంతో స్ఫూర్తిదాయకమని ఎన్నారై సేవా సమితి కువైట్ వారి సేవలను కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సలీం, నాగేష్, శ్రీనివాసులు, రఫీ, రాయవరం, మణి తదితర జనసైనికులు పాల్గొన్నారు.

**22వ రోజు సేవా కార్యక్రమాలు**

జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ ఆధ్వర్యంలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలో భాగంగా 22వ రోజు చంద్రగిరి నియోజకవర్గం, ఎర్రా వారి పాలెం మండలం చింతగుంట గ్రామంలో ఆది ఆంధ్ర హరిజన వాడలో ఉన్న డప్పు కళాకారులకు డప్పులు అందించారు. సిద్దయ్య వారి బృందానికి 10 డప్పులని చింతగుంట గ్రామస్తులు కంచన రాజగోపాల్ రెడ్డి కుమారుడు కంచన శ్రీకాంత్ దాతృత్వంతో అందచేశారు. ఈ డప్పులని జనసేన పార్టీ చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి, జిల్లా కార్యదర్శి పోటుకూరి ఆనంద్, జనసేన



సీనియర్ నాయకులు చింతకాయల కృష్ణయ్య, జాయింట్ సెక్రటరీ బీగాలా అరుణ, మండల నాయకులు ముంద్లపాటి మురళి, జస్వంత్, నాగేంద్ర, శేఖర్, సాయి,రెడ్డి, గజేంద్ర, సునీల్, జనసేన నాయకుల సమక్షంలో వారికి అందజేయడం జరిగింది. రాబోయే రోజుల్లో జనసేన పార్టీతో కలసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని, తమకి జనసేన పార్టీ తరపున డప్పులు పంపించిన జనసేన నాయకులు కంచన శ్రీకాంత్‌కి, జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ వారికి మరియు జనసేన నాయకులకి ధన్యవాదాలు తెలియచేసారు.

**23వ రోజు సేవా కార్యక్రమాలు**



జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ ఆధ్వర్యంలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలో భాగంగా 23వ రోజు రాజంపేట మండలంలోని అత్తిరాల గ్రామంలోని ఎస్‌టి కాలనీలో జరిగింది. జనసేన అధ్యక్షులు పవన కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలో భాగంగా జనసేన తాళ్ళ పాక శంకరయ్య, కొతూరు వీరాచారి ఆధ్వర్యంలో జరిగింది. కొంత మంది పేద వాళ్ళకి బట్టలు పంపిణీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కడప జిల్లా జనసేన లీగల్ సెల్ అధ్యక్షులు కరుణాకర రాజు చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రామచంద్ర నాయక్, ఉపాధ్యక్షులు పగడాల అంజన్ కుమార్, నాయకులు కంచన శ్రీకాంత్, మాదాసు నరసింహులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పుల్లయ్య, గోవర్ధన్, నందలూరు వాసు, సిదిక్ భాషవేణు రాయల్, సుండు పల్లి రాజ గోపాల్, వీరబల్లి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**జనసేనపార్టీ కువైట్ ఆధ్వర్యంలో 24వ రోజు కార్యక్రమం**



కోవూరు, (జనస్వరం) : కోవూరు నియోజకవర్గం పరిధిలోని నందల గుంట లోని న్యూ లైఫ్ చైల్డ్రెన్స్ హోమ్ అనాథాశ్రమంలో దుప్పట్ల అవసరమని తెలుసుకొని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా జనసేన పార్టీ కువైట్ వారు నిర్వహిస్తున్న 30 రోజులు 30 కార్యక్రమాలు లో భాగంగా కోవూరు నియోజకవర్గం పరిధిలోని నందలగుంటలోని న్యూ లైఫ్ చైల్డ్రెన్స్ హోమ్ అనాథాశ్రమంలో జనసేన పార్టీ కువైట్ వారి ఆధ్వర్యంలో ఆశ్రమంలోని పిల్లలకు దుప్పట్లు, బ్రెడ్, స్వీట్స్, బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన జనసేనపార్టీ కువైట్ జనసేన నాయకులు గ్రంధి ప్రసాద్ రాయల్, మహేష్‌బినాయుడు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, ఉపాధ్యక్షుడు బద్దిపూడి సుధీర్, ప్రధాన కార్యదర్శి మున్వర్ బాషా, కోవూరు నియోజకవర్గం నాయకులు కత్తి తిరుమల, విడవలూరు మండలం ఇంఛార్జ్ శ్రీనాథ్ యాదవ్, ఆత్మకూరు నియోజకవర్గ జనసైనికుడు చిన్నా జనసేన, కోవూరు నియోజకవర్గం జనసైనికులు అల్తాఫ్, మహేష్, ఉదయ్, తన్మయ్ తదితురులు పాల్గొన్నారు.

# 24వ రోజు సేవా కార్యక్రమాలు

జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ ఆధ్వర్యంలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలో భాగంగా 24వ రోజు చిత్తూరు జిల్లా తిరుపతిలో జరిగింది. జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ గౌరవ సభ్యులు చిరంజీవి రామచంద్రనాయక్ సాయం నరసింహులు ఇంతియాజ్ సహకారంతో చిత్తూరు జిల్లా తిరుపతి చెందిన రమావత్ చిన్ని కిష్టయ్య నాయక్ నిరుపేద విద్యార్థి కి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన జనసేన నాయకుల తిరుపతి జనసేన పార్టీ ఇన్చార్జ్ కిరణ్ రాయల్, రాజారెడ్డి, రాజేష్ యాదవ్, మధు చేతుల మీదుగా ఆర్థిక సహాయం చేశారు. కిరణ్ రాయల్ మాట్లాడుతూ జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయని, ఈ సందర్భంగా అధ్యక్షులు




రామచంద్ర నాయక్, ఉపాధ్యక్షులు పగడాల అంజన్ కుమార్, నాయకులు కంచన శ్రీకాంత్, మాదాసు నరసింహ, దండు చంద్రశేఖర్, ఇంతియాజ్, నరసింహులు, రామచంద్రనాయక్, చిరంజీవికు తన అభినందనలు తెలిపారు. సిటీ అధ్యక్షుడు రాజారెడ్డి మాట్లాడుతూ కువైట్ లో ఉంటూ మాతృభూమికి, జనసేన బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్న జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ సభ్యులందరూ ఎంతో ధన్యులని, ఈ సందర్భంగా దాతలు ఇంతియాజ్ రాంచందర్ నాయక్, చిరంజీవి, సాయం నరసింహులుకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. యువ నాయకులు మధు మాట్లాడుతూ కోవిడ్ లాక్ డౌన్ నాటి నుండి నేటివరకూ అవిశ్రాంతంగా సేవలు అందించడం ఎంతో స్ఫూర్తిదాయకం అని ఎన్నారై సేవా సమితి కువైట్ వారి సేవలను కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

# 25వ రోజు సేవా కార్యక్రమాలు



జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ ఆధ్వర్యంలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలో భాగంగా 25వ రోజు కడప జిల్లా, సిద్ధవటం మండలంలోని పరమాత్మ సేవా సమితి ఆశ్రమం నందు జరిగింది. అట్టడుగు వర్గాల మహిళల అభ్యున్నతే జనసేన లక్ష్యంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు మాసోత్సవాల సందర్భంగా 30 రోజులు 30 ప్రాంతాలు 30 సేవా కార్యక్రమాల్లో భాగంగా 25వ రోజు సిద్ధవటం మండలం లోని పరమాత్మ సేవా సమితి ఆశ్రమం నందు జరిగింది. జనసేన జనసేన ఎన్నారై సేవాసమితి కువైట్ వారి ఆధ్వర్యంలో శివ శంకర్, పెంచలయ్య, సుబ్బ నరసయ్య, దాతల సహకారంతో ఆశ్రమంలోని నిరాశ్రయులకు కొత్త బట్టలు పంపిణీ చేసి, 4 బియ్యం ప్యాకెట్లు, నిత్యావసర సరుకులు కడప జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పంద్రా రంజిత్ కుమార్ చేతుల మీదుగా పరమాత్మ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మలిశెట్టి వెంకటరమణ గారికి అందజేశారు. వెంకట రమణ మాట్లాడుతూ జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయని, ఈ సందర్భంగా అధ్యక్షులు రామచంద్ర నాయక్, ఉపాధ్యక్షులు పగడాల అంజన్ కుమార్, నాయకులు కంచన శ్రీకాంత్, మాదాసు నరసింహ, దండు చంద్రశేఖర్, ఇంతియాజ్, నరసింహులు, రామచంద్రనాయక్, చిరంజీవికు తన అభినందనలు తెలిపారు. సిటీ అధ్యక్షుడు రాజారెడ్డి మాట్లాడుతూ కువైట్ లో ఉంటూ మాతృభూమికి, జనసేన బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్న జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ సభ్యులందరూ ఎంతో ధన్యులని అన్నారు. ఈ కార్యక్రమంలో అతికారి నాగేంద్ర, వంశీకృష్ణ, పుత్తరాజు, కొట్టే రాజేష్, కిరణ్ కుమార్, సాయి కుమార్, పాల్గొన్నారు.

# పాఠశాలలో కోవిడ్ నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి

### జనసేన నేత రాహుల్ సాగర్



ఎమ్మిగనూరు, (కర్నూలు) : పాఠశాలలో కోవిడ్ నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి. రాహుల్ సాగర్ స్థానిక జనసేన పార్టీ కార్యాలయం నందు విలేకర్ల సమావేశంలో మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్ మాట్లాడుతూ ఇటీవలే తెరిచిన గవర్నమెంట్ మరియు ప్రైవేట్ పాఠశాలలో కోవిడ్ నిబంధనలు పాటించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులు చాలా వరకు మాస్కు ధరించి కోకుండా భౌతిక దూరాన్ని మరిచి యధేచ్ఛగా తిరుగుతున్నారని, ఇది ఇలానే కొనసాగితే పిల్లలకు కరోనా సోకే ప్రమాదం ఉందని దీన్ని దృష్టా అధికారులు ప్రత్యేక ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో కోవిడ్ నిబంధనలు పాటించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షబ్బీర్, రషీద్, శివ తదితరులు పాల్గొన్నారు.

# సోమశిల జలాశయ ప్రాజెక్ట్ ను సందర్శించిన ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్



**ఆత్మకూరు, (జనస్వరం) :** ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ స్థానిక జనసైనికులుతో కలిసి గత సంవత్సరం వరదల కారణంగా దెబ్బతిన్న, సోమశిల జలాశయానికి చెందిన ప్రాంతాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నెల్లూరు జిల్లా ప్రజల పాలిట ఆధునిక దేవాలయం మన సోమశిల జలాశయం. నెల్లూరు జిల్లాలోని అన్ని జలాశయాలతో కలిపి సుమారు 180 టీఎంసీల నీటి నిల్వ కు కారణమైన జలాశయం ఇది. నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాల రైతాంగం యొక్క సాగు, తాగునీటి అవసరాలు మాత్రమే కాకుండా తమిళనాడు ప్రజానీకం యొక్క తాగునీటి అవసరాలు కూడా తీరుస్తున్న, వరప్రదాయిని ఈ జలాశయం. ఇంతటి ప్రాముఖ్యత గల, ఈ అంతర్రాష్ట్ర జలాశయం ముందు భాగం గత సంవత్సరము వచ్చిన వరదల కారణంగా పూర్తిగా దెబ్బ తినడం జరిగింది. జనవరిలో సోమశిల జలాశయానికి సాంకేతిక కమిటీ పరిశీలించి, ఆగష్టు లోపల పనులు పూర్తి చేయాలని ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరిగింది, కానీ పాలకుల అసమర్థత, అలసత్వం కారణంగా జలాశయం యొక్క మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. పాలకుల నిర్లక్ష్యానికి రెండు రోజుల క్రితం పులిచింతల గేట్లు తెగి జీవజలములు వృథాగా సముద్రం పాలుకావడం మాత్రమే కాకుండా, తీవ్రమైన నష్టం జరిగిన విషయం తెలిసినదే. గత వరదల కారణంగా సోమశిల ముందుభాగంలో ఏర్పడిన షుమారు 30 అడుగుల లోతు గుంటలు ఏర్పడ్డాయి. వీటి కారణంగా సోమశిల ప్రధాన కట్టడానికి పెను ప్రమాదం పొంచి ఉంది. వెంటనే పాలకులు తమ అలసత్వాన్ని వీడి మరమ్మతులను చేయని పక్షంలో, సోమశిల జలాశయం దిగువున అన్ని గ్రామాల ప్రజలకు పెను ముప్పు పొంచి ఉంది. ఆత్మకూరు జనసేన పార్టీ ఆధ్వర్యంలో రెండు నెలల క్రితమే ప్రభుత్వాన్ని ఈ విషయమై హెచ్చరించడం జరిగింది. ఈ రోజు సోమశిల జలాశయం 75% నీటితో నిండినది. మరి కొద్ది రోజుల్లోనే జలాశయం నిండే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం తమ అలసత్వాన్ని, నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే మరమత్తులు పూర్తి చేయాలని, జలాశయానికి రాబోయే పెను ముప్పు నుండి కాపాడాలని, జనసేన పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో జనసైనికులు తదితురులు పాల్గొన్నారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి
వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900
జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..
phone pe / google pay
UPI id : janaswaram@ybl